# ఏపీపీఎస్సీ గ్రూప్‌-2 స్క్రీనింగ్‌ టెస్ట్‌ మోడల్‌ పేపర్‌

**సమయం: 2 గంటల 30 నిమిషాలు** **మొత్తం ప్రశ్నలు: 150** **గరిష్ఠ మార్కులు: 150**

**1.** ప్రతిష్ఠాత్మక స్వచ్ఛ భారత్‌ కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం ఏ రోజున ప్రారంభించింది?

1) 2013, అక్టోబరు 2 2) 2014, అక్టోబరు 2

3) 2015, అక్టోబరు 2 4) 2016, అక్టోబరు 2

**2.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) ఆంధ్రప్రదేశ్‌లో అసంఘటిత రంగ కార్మికుల కోసం చంద్రన్న బీమా పథకం ప్రారంభించారు.

బి) ఈ పథకాన్ని 2016, అక్టోబరు 2న తిరుపతిలో ప్రారంభించారు.

సి) ఈ పథకాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

1) ఎ మాత్రమే సరైంది 2) ఎ, బి సరైనవి 3) ఎ, సి సరైనవి 4) అన్నీ సరైనవి

**3.** 2016, అక్టోబరులో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన గూగుల్‌ సైన్స్‌ ఫెయిర్‌లో రూ.33 లక్షల ఉపకార వేతనాన్ని గెలుపొందిన భారత సంతతికి చెందిన దక్షిణాఫ్రికా విద్యార్థిని గుర్తించండి.

1) కియారా నిర్ఘిన్‌ 2) అమృతా పటేల్‌ 3) నీతి ప్రీతమ్‌ 4) అన్షు గైక్వాడ్‌

**4.** కొత్తగా ఏర్పాటైన ఆర్‌బీఐ పరపతి విధాన కమిటీ (ఎంపీసీ) తొలిసారిగా ముంబయిలో ఏ రోజున సమావేశమైంది?

1) 2016, అక్టోబరు 1 2) 2016, అక్టోబరు 3

3) 2016, అక్టోబరు 5 4) 2016, అక్టోబరు 7

**5.** 2016 నోబెల్‌ వైద్య పురస్కార గ్రహీతను గుర్తించండి.

1) డేవిడ్‌ థౌలెస్‌ 2) డంకన్‌ హాల్డేన్‌

3) మైఖేల్‌ కోస్టెర్లిట్జ్‌ 4) యోషినోరి ఓహ్సుమి

**6.** ఇటీవల భారత క్రికెట్‌ జట్టు సొంతగడ్డపై తన 250వ టెస్టు మ్యాచ్‌ను న్యూజిలాండ్‌తో ఎక్కడ ఆడింది?

1) కాన్పూర్‌ 2) దిల్లీ 3) కోల్‌కతా 4) విశాఖపట్నం

**7.** 'మిస్‌ యునైటెడ్‌ కాంటినెంట్స్‌ 2016' పోటీల్లో సెకండ్‌ రన్నరప్‌గా నిలిచిన భారత యువతి?

1) లోపా ముద్ర రౌత్‌ 2) సాత్విక శివానీ

3) అతిథి గ్రోవర్‌ 4) ప్రవల్లికా సింగ్‌

**8.** ఇటీవల రాజ్యసభకు నామినేట్‌ అయిన టీవీ నటిని ('మహాభారత్‌' సీరియల్‌లో ద్రౌపది పాత్రధారి) గుర్తించండి.

1) నేహా దండేకర్‌ 2) రూపా గంగూలీ

3) ప్రీతి సునంద్‌ 4) దీపిక చిఖాలియా

**9.** జీశాట్‌ – 18 ఉపగ్రహాన్ని భారత్‌ ప్రయోగించిన రోజు?

1) 2016, అక్టోబరు 2 2) 2016, అక్టోబరు 6

3) 2016, అక్టోబరు 10 4) 2016, అక్టోబరు 14

**10.** వాతావరణ మార్పులపై చరిత్రాత్మక ప్యారిస్‌ ఒప్పందం ఏ రోజు నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2016, సెప్టెంబరు 4 2) 2016, అక్టోబరు 4

3) 2016, నవంబరు 4 4) 2016, డిసెంబరు 4

**11.** కబడ్డీ ప్రపంచకప్ – 2016 విజేత ఎవరు?

1) ఇరాన్ 2) థాయ్‌లాండ్ 3) పాకిస్థాన్ 4) భారత్

**12.** జాతీయ వైమానిక దినోత్సవాన్ని ఏ రోజున నిర్వహిస్తారు?

1) ఆగస్టు 8 2) సెప్టెంబరు 8 3) అక్టోబరు 8 4) నవంబరు 8

**13.** నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణంపై 60 ఏళ్ల కిందటి ఏ దేశ ప్రభుత్వ విచారణ నివేదిక ఇటీవల వెలుగు చూసింది?

1) సింగపూర్ 2) చైనా 3) జపాన్ 4) రష్యా

**14.** తమిళనాడు ఇన్‌ఛార్జి గవర్నరుగా 2016, సెప్టెంబరులో బాధ్యతలు స్వీకరించిన చెన్నమనేని విద్యాసాగరరావు ఏ రాష్ట్ర గవర్నరుగా వ్యవహరిస్తున్నారు?

1) ఉత్తర్‌ప్రదేశ్ 2) మహారాష్ట్ర 3) గుజరాత్ 4) మధ్యప్రదేశ్

**15.** 2016 సెప్టెంబరులో జి – 20 దేశాల శిఖరాగ్ర సమావేశాన్ని ఏ నగరంలో నిర్వహించారు?

1) హాంగ్‌ఝౌ 2) న్యూయార్క్ 3) మాస్కో 4) ప్రిటోరియా

**16.** టీ20 క్రికెట్ మ్యాచ్‌లో ప్రపంచ రికార్డు సృష్టిస్తూ ఇటీవల ఏ జట్టు అత్యధికంగా 263 పరుగులు సాధించింది?

1) దక్షిణాఫ్రికా 2) ఆస్ట్రేలియా 3) వెస్టిండీస్ 4) న్యూజిలాండ్

**17.** వస్తుసేవల పన్ను (జీఎస్‌టీ) రాజ్యాంగ సవరణ బిల్లుకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఏ రోజున ఆమోదం తెలిపింది?

1) 2016, సెప్టెంబరు 4 2) 2016, సెప్టెంబరు 6

3) 2016, సెప్టెంబరు 8 4) 2016, సెప్టెంబరు 10

**18.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) 2016, సెప్టెంబరు 20 వరకూ కావేరి నది నుంచి తమిళనాడుకు రోజుకు 12 వేల క్యూసెక్కుల నీటిని ఇవ్వాల్సిందేనని కర్ణాటకను సుప్రీంకోర్టు సెప్టెంబరు 12న ఆదేశించింది.

బి) కావేరీ జలాల వివాదం నేపథ్యంలో కర్ణాటక, తమిళనాడుల్లో భారీ విధ్వంసం చోటు చేసుకుంది.

1) ఎ సరైంది 2) బి సరైంది 3) ఎ, బి సరైనవి కావు 4) రెండూ సరైనవే

**19.** ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి వెన్నం జ్యోతి సురేఖ ఏ క్రీడతో సంబంధం కలిగి ఉన్నారు?

1) ఖో-ఖో 2) కబడ్డీ 3) బ్యాడ్మింటన్ 4) ఆర్చరీ

**20.** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో ఉన్న సంస్థల విభజన కోసం ఏర్పాటైన షీలా బేడి కమిటీ గడువును కేంద్రం ఎప్పటివరకు పొడిగించింది?

1) 2017, జనవరి 31 2) 2017, ఫిబ్రవరి 28

3) 2017, మార్చి 31 4) 2017, ఏప్రిల్ 30

**21.** 'ఉరి' ఉగ్రదాడులు జరిగిన రోజు?

1) 2016, సెప్టెంబరు 12 2) 2016, సెప్టెంబరు 14

3) 2016, సెప్టెంబరు 16 4) 2016, సెప్టెంబరు 18

**22.** ఆంధ్రప్రదేశ్‌లోని ఏ జిల్లాలో ఉన్న నెమ్మలూరు వద్ద ఇటీవల బెల్ పరిశ్రమకు శంకుస్థాపన జరిగింది?

1) గుంటూరు 2) కృష్ణా 3) ప్రకాశం 4) నెల్లూరు

**23.** అంతర్జాతీయ లా కమిషన్ సభ్యుడిగా 2016 నవంబరులో ఎన్నికైన భారత యువ న్యాయవాదిని గుర్తించండి.

1) అనిరుద్ధ రాజ్‌పుత్ 2) కేశవ్ ప్రసాద్ 3) అభ్యాస్ చౌదరి 4) అవినాష్ జజ్జర్

**24.** ఇంటర్నెట్ కార్పొరేషన్ ఆఫ్ అసైన్డ్ నేమ్స్ అండ్ నెంబర్స్ (ఐకాన్) 57వ అంతర్జాతీయ సదస్సును 2016, నవంబరులో ఎక్కడ నిర్వహించారు?

1) విశాఖపట్నం 2) హైదరాబాద్ 3) దిల్లీ 4) కోల్‌కతా

**25.** 2016, నవంబరులో రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఏ దేశ పర్యటనలో భాగంగా సీతాదేవి జన్మ స్థలమైన జనక్‌పూర్‌ను సందర్శించారు?

1) శ్రీలంక 2) నేపాల్ 3) థాయ్‌లాండ్ 4) కాంబోడియా

**26.** ఆసియా హాకీ మహిళల ఛాంపియన్స్ ట్రోఫీ – 2016 విజేత?

1) చైనా 2) పాకిస్థాన్ 3) భారత్ 4) శ్రీలంక

**27.** తొలి అంతర్జాతీయ వ్యవసాయ జీవవైవిధ్య సదస్సును 2016, నవంబరులో ఎక్కడ నిర్వహించారు?

1) ఫిలిప్పీన్స్ 2) కొలంబో 3) సింగపూర్ 4) దిల్లీ

**28.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) 2016, నవంబరు 10న కేంద్ర ప్రభుత్వం పెద్ద నోట్లను రద్దు చేసింది.

బి) రద్దయిన పెద్ద నోట్లలో రూ.500, రూ.1000 ఉన్నాయి.

సి) రద్దయిన పెద్ద నోట్లను డిసెంబరు 30 వరకు బ్యాంకుల్లో, తపాలా కార్యాలయాల్లో మార్చుకోవచ్చు.

1) ఎ, బి సరైనవి 2) ఎ మాత్రమే సరైంది

3) బి, సి సరైనవి 4) పై మూడూ సరైనవి

**29.** 2016 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కీలక పోలింగ్ ఘట్టాన్ని ఏ రోజున నిర్వహించారు?

1) నవంబరు 5 2) నవంబరు 8

3) నవంబరు 11 4) నవంబరు 14

**30.** దేశంలోనే తొలిసారిగా ఏ రెండు రాష్ట్రాల్లో తీర ఉపాధి మండళ్ల (సీఈజెడ్)ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది?

1) ఆంధ్రప్రదేశ్, ఒడిశా 2) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు

3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర 4) ఆంధ్రప్రదేశ్, గుజరాత్

**31.** ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీసిటీలో టైర్ల తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి ఇటీవల ఏ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది?

1) జేకే టైర్స్ 2) ఎంఆర్ఎఫ్ 3) మిచెలిన్ 4) అపోలో

**32.** 2020లో 32వ ఒలింపిక్స్‌ను ఏ నగరం నిర్వహించనుంది?

1) లండన్ 2) న్యూయార్క్ 3) మాస్కో 4) టోక్యో

**33.** 2016, నవంబరులో ఆస్కార్ లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ పురస్కారం పొందిన నటుడు?

1) అమితాబ్ బచ్చన్ 2) ఆర్నాల్డ్ ష్వార్జ్‌నెగ్గర్

3) లియోనార్డో 4) జాకీచాన్

**34.** తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) నిర్వహిస్తోన్న 'మన గుడి' ఎన్నో విడత కార్యక్రమాన్ని 2016, నవంబరులో రెండు తెలుగు రాష్ట్రాల్లో చేపట్టారు?

1) 2 2) 4 3) 6 4) 8

**35.** కింది అంశాల్లో సరైనవి గుర్తించండి.

ఎ) 'సంసద్ ఆదర్శ్ గ్రామ్ యోజన' కింద సచిన్ తెందూల్కర్ దత్తత తీసుకున్న గ్రామం ఏపీలోని పుట్టంరాజు వారి కండ్రిగ

బి) పుట్టంరాజు వారి కండ్రిగ ప్రకాశం జిల్లాలో ఉంది.

సి) సచిన్ తెందూల్కర్ రాజ్యసభ సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు.

1) ఎ మాత్రమే 2) ఎ, బి మాత్రమే
3) ఎ, సి మాత్రమే 4) పై మూడూ

**36.** పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నాబార్డు నుంచి తొలి దశగా ఎంత రుణం మంజూరు చేయడానికి కేంద్ర ఆర్థిక శాఖ ఇటీవల అనుమతిచ్చింది?

1) రూ.2,781.54 కోట్లు 2) రూ.2,881.54 కోట్లు
3) రూ.2,981.54 కోట్లు 4) రూ.3,181.54 కోట్లు

**37.** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ – 2016 విజేత మాగ్నస్ కార్ల్‌సన్ ఏ దేశస్థుడు?

1) నార్వే 2) రష్యా 3) స్పెయిన్ 4) అమెరికా

**38.** డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ స్మృతి చిహ్నం 'చైత్యభూమి' ఎక్కడ ఉంది?

1) దిల్లీ 2) ముంబయి 3) పుణె 4) లఖ్‌నవూ

**39.** ఏ జిల్లాలోని గొల్లపల్లి జలాశయానికి సీఎం చంద్రబాబు 'ఎన్టీఆర్ జలాశయం'గా నామకరణం చేశారు?

1) కర్నూలు 2) కడప 3) అనంతపురం 4) చిత్తూరు

**40.** 'హార్ట్ ఆఫ్ ఆసియా' సదస్సును 2016, డిసెంబరులో ఎక్కడ నిర్వహించారు?

1) కోల్‌కతా 2) దిల్లీ 3) అమృత్‌సర్ 4) కాన్పూర్

**41.** మహిళల ఆసియా టీ20 క్రికెట్ టోర్నీ – 2016 విజేత?

1) పాకిస్థాన్ 2) శ్రీలంక 3) బంగ్లాదేశ్ 4) భారత్

**42.** 2016, డిసెంబరులో ఏ దేశ ప్రధానమంత్రి మెటియో రెంజీ తన పదవికి రాజీనామా చేశారు?

1) ఐర్లాండ్ 2) ఇటలీ 3) ఫ్రాన్స్ 4) ఫిన్‌లాండ్

**43.** తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత మరణించిన రోజు?

1) డిసెంబరు 5 2) డిసెంబరు 7 3) డిసెంబరు 9 4) డిసెంబరు 11

**44.** 'ఏపీ పర్సు' మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడ ప్రారంభించారు?

1) విశాఖపట్నం 2) తిరుపతి 3) విజయవాడ 4) అనంతపురం

**45.** జనరల్ జేమ్స్ మ్యాటిస్‌ను ఏ శాఖ మంత్రిగా నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంపిక చేశారు?

1) విదేశాంగ 2) రక్షణ 3) ఆర్థిక 4) హోం

**46.** 2016 – 17 ఆర్థిక సంవత్సరం తొలి 6 నెలల్లో ఎంత శాతం రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్‌డీపీ) వృద్ధిరేటును రాష్ట్రం సాధించినట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు?

1) 10.23% 2) 12.23% 3) 14.23% 4) 16.23%

**47.** 2016, డిసెంబరులో చెన్నైను అతలాకుతలం చేసిన పెను తుపాను?

1) రోను 2) ఒమన్ 3) వర్ధ 4) లెహర్

www.eenadupratibha.net

**48.** భారత పార్లమెంటుపై ఉగ్రదాడి జరిగిన రోజు?

1) 2001, డిసెంబరు 13
2) 2003, డిసెంబరు 13
3) 2005, డిసెంబరు 13
4) 2007, డిసెంబరు 13

**49.** యునిసెఫ్ గ్లోబల్ గుడ్‌విల్ కొత్త ప్రచారకురాలిగా నియమితులైన బాలీవుడ్ నటి?

1) అనుష్క శర్మ
2) దీపికా పదుకునే
3) కత్రినా కైఫ్
4) ప్రియాంక చోప్రా

**50.** ఇటీవల తెలంగాణలో కొత్తగా ఎన్ని జిల్లాలను ఏర్పాటు చేశారు?

1) 15
2) 17
3) 19
4) 21

**51.** భారత్‌లో ద్విసభా విధానానికి పునాదులు వేసిన 1919 మాంటేగ్ ఛెమ్స్‌ఫర్డ్ సంస్కరణల చట్టానికి సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) కేంద్ర శాసనసభలో మొదటిసారిగా ద్విసభా విధానాన్ని ప్రవేశపెట్టారు.
2) రాష్ట్రస్థాయిలో మొదటిసారిగా ద్విసభా విధానం ప్రవేశపెట్టారు.
3) రాష్ట్రస్థాయిలో మొదటిసారిగా ద్వంద్వ పాలనను ప్రవేశపెట్టి పరిపాలనాంశాలను ట్రాన్స్‌ఫర్డ్, రిజర్వ్‌డ్ అంశాలుగా విభజించారు.
4) రైల్వే బడ్జెట్‌ను సాధారణ బడ్జెట్ నుంచి వేరు చేశారు.

**52.** 1947, ఆగస్టు, 15న జవహర్‌లాల్ నెహ్రూ నేతృత్వంలో ఏర్పడిన స్వతంత్ర భారతదేశ మొదటి మంత్రివర్గంలో మంత్రులు నిర్వహించిన శాఖలకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ – వ్యవసాయం, ఆహార శాఖలు
2) మౌలానా అబుల్ కలాం ఆజాద్ – విద్యా శాఖ
3) రాజకుమారి అమృత కౌర్ – వైద్య, ఆరోగ్య శాఖ
4) జాన్ మథాయి – ఆర్థిక, రక్షణశాఖలు

**53.** రాజ్యాంగ పరిషత్‌లో వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించినవారికి సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

| వర్గం | ప్రాతినిధ్యం వహించినవారు |
|---|---|
| 1) అల్పసంఖ్యాక వర్గం | హెచ్.సి. ముఖర్జీ |
| 2) యూరోపియన్‌లు | ఫ్రాంక్ ఆంటోని |
| 3) మహిళలు | విజయలక్ష్మి పండిట్ |
| 4) పారశీకులు | హెచ్.పి. మోదీ |

**54.** భారత రాజ్యాంగ నిర్మాతలు వివిధ దేశాల రాజ్యాంగాల నుంచి గ్రహించిన అంశాలకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) పార్లమెంటరీ తరహా ప్రభుత్వ విధానం – బ్రిటన్
2) ప్రాథమిక హక్కులు, మహాభియోగ తీర్మానం – అమెరికా
3) రాజ్యాంగ సవరణ విధానం – దక్షిణాఫ్రికా
4) ఉమ్మడి జాబితా – ఫ్రాన్స్

www.eenadupratibha.net

**55.** భారత రాజ్యాంగంపై ప్రముఖుల వ్యాఖ్యానాలకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) 'భారత రాజ్యాంగం బేరమాడు సమాఖ్య' – ఎర్నెస్ట్ బార్కర్

2) 'భారత రాజ్యాంగం అర్ధ సమాఖ్య' – కె.సి. వేర్

3) 'భారత రాజ్యాంగం అందమైన అతుకుల బొంత' – గ్రాన్‌విల్ ఆస్టిన్

4) 'భారత రాజ్యాంగం న్యాయవాదుల స్వర్గం' – ఐవర్ జెన్నింగ్స్

**56.** కిందివాటిలో సమాఖ్య రాజ్యం లక్షణం కానిది ఏది?

1) దృఢ రాజ్యాంగం

2) లిఖిత రాజ్యాంగం

3) అత్యవసర పరిస్థితి అధికారాలు

4) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య అధికారాల విభజన

**57.** భారత ప్రజాస్వామ్యానికి పునాదిరాళ్లుగా పరిగణించే ప్రాథమిక హక్కులకు సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో 3వ భాగంలోని ఆర్టికల్ – 12 నుంచి 35 మధ్య వివరించారు.

2) ప్రాథమిక హక్కుల ఉపసంఘానికి అధ్యక్షులు – కె.ఎం. మున్షీ

3) ప్రాథమిక హక్కుల సలహా సంఘానికి అధ్యక్షులు – సర్దార్ వల్లభాయ్ పటేల్

4) 1931లో కరాచీలో సర్దార్ వల్లభాయ్ పటేల్ అధ్యక్షతన జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సీ) సమావేశంలో ప్రాథమిక హక్కులను డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు.

**58.** ప్రాథమిక హక్కుల రక్షణ కోసం ఆర్టికల్ – 32 ప్రకారం సుప్రీంకోర్టు; ఆర్టికల్ – 226 ప్రకారం హైకోర్టులు 'రిట్స్' జారీ చేస్తాయి. ఈవిధంగా జారీ చేసే 'రిట్స్'లో లేని దాన్ని గుర్తించండి.

1) మాండమస్, హెబియస్ కార్పస్

2) ప్రొహిబిషన్, సెర్షియోరరీ

3) కోవారెంటో

4) ఇంట్రావైర్స్

**59.** కింద పేర్కొన్న ప్రాథమిక హక్కులు – వాటిని రాజ్యాంగంలో పొందుపరచిన ఆర్టికల్స్‌తో జతపరచండి.

| | |
|---|---|
| 1) పీడనాన్ని నిరోధించే హక్కు | i) ఆర్టికల్స్ 25 – 28 |
| 2) మత స్వాతంత్ర్యపు హక్కు | ii) ఆర్టికల్స్ 14 – 18 |
| 3) విద్యా, సాంస్కృతిక హక్కు | iii) ఆర్టికల్స్ 23 – 24 |
| 4) సమానత్వపు హక్కు | iv) ఆర్టికల్స్ 29 – 30 |

1) a-iv, b-ii, c-i, d-iii
2) a-iii, b-ii, c-i, d-iv
3) a-iii, b-i, c-iv, d-ii
4) a-iv, b-iii, c-i, d-ii

**60.** భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆదేశిక సూత్రాలకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) రాజ్యాంగంలో 4వ భాగంలో ఆర్టికల్స్ 36 నుంచి 51 మధ్య వీటిని పొందుపరిచారు.

2) ఆదేశిక సూత్రాలను పొందుపరిచిన మొదటి రాజ్యాంగం – స్పెయిన్

3) మన రాజ్యాంగ నిర్మాతలు ఆదేశిక సూత్రాలను ఐర్లాండ్ నుంచి గ్రహించారు.

4) ఆదేశిక సూత్రాల రక్షణ కోసం న్యాయస్థానాలు ప్రత్యేక రిట్స్ జారీ చేస్తాయి.

www.eenadupratibha.net

**61.** కింద పేర్కొన్న ఆదేశిక సూత్రాలకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) ఆర్టికల్ – 40 – గ్రామ పంచాయతీల ఏర్పాటు

2) ఆర్టికల్ – 44 – దేశ పౌరులందరికీ ఒకేరకమైన ఉమ్మడి న్యాయస్మృతి

3) ఆర్టికల్ – 46 – కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను వేరుచేయడం

4) ఆర్టికల్ – 47 – మద్యపానాన్ని, మత్తు పదార్థాలను నిషేధించాలి.

**62.** 1980లో మినర్వామిల్స్ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో లేని అంశాన్ని గుర్తించండి.

1) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు పరస్పరం విరుద్ధమైనవి కావు.

2) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు భారత ప్రజాస్వామ్యానికి రథచక్రాల్లాంటివి.

3) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాల మధ్య సంఘర్షణ ఏర్పడితే ప్రాథమిక హక్కులే ప్రాధాన్యాన్ని కలిగి ఉంటాయి.

4) ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలకు అనుబంధంగా ఉంటాయి.

**63.** ప్రాథమిక విధులకు సంబంధించి కిందివాటిలో సరికానిదాన్ని గుర్తించండి.

1) రాజ్యాంగంలో 4 (A) భాగంలో, ఆర్టికల్ – 51 (A)లో పొందుపరిచారు.

2) స్వరణ్‌సింగ్ కమిటీ సిఫార్సుల మేరకు 10 ప్రాథమిక విధులను ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా చేర్చింది.

3) ప్రాథమిక విధులకు న్యాయస్థానాల సంరక్షణ ఉంది.

4) ప్రస్తుతం ప్రాథమిక విధుల సంఖ్య – 11

**64.** జాతీయ జెండాను ఎగరవేయడం భావ వ్యక్తీకరణ స్వేచ్ఛలో అంతర్భాగమని సుప్రీంకోర్టు ఏ కేసు సందర్భంగా పేర్కొంది?

1) నవీన్ జిందాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

2) కామేశ్వరి సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసు

3) బిజయ్ ఇమ్మాన్యుయేల్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ కేసు

4) ఆరుణా రాయ్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు

**65.** పార్లమెంటు సమావేశాలు లేని సమయంలో ఆర్టికల్ 123 ప్రకారం దేశ శ్రేయస్సు కోసం భారత రాష్ట్రపతి జారీచేసే 'ఆర్డినెన్స్' గరిష్ఠ జీవిత కాలాన్ని గుర్తించండి.

1) పార్లమెంటు సమావేశమైనప్పటి నుంచి 6 వారాలు

2) 6 నెలలు + 6 వారాలు

3) 7 1/2 నెలలు లేదా 222 రోజులు

4) పైవన్నీ సరైనవే

**66.** భారత రాష్ట్రపతిని ఎన్నుకునే Electoral College లో సభ్యులు కానిది ఎవరు?

1) పార్లమెంటు మొత్తం సభ్యులు

2) పార్లమెంటుకు ఎన్నికైన సభ్యులు

3) రాష్ట్రాల విధాన సభలకు ఎన్నికైన సభ్యులు

4) ఢిల్లీ, పాండిచ్చేరిల విధానసభలకు ఎన్నికైన సభ్యులు

www.eenadupratibha.net

**67.** భారత రాష్ట్రపతిని పదవి నుంచి తొలగించడానికి సంబంధించిన విషయాల్లో సరికాని దాన్ని గుర్తించండి.

1) రాష్ట్రపతిని పదవి నుంచి తొలగించే మహాభియోగ తీర్మానాన్ని అమెరికా నుంచి గ్రహించారు.

2) మహాభియోగ తీర్మానాన్ని 14 రోజుల ముందస్తు నోటీసుతో 1/4వ వంతు సభ్యుల సంతకాలతో పార్లమెంటు ఉభయసభల్లో ఏ సభలోనైనా ప్రవేశపెట్టవచ్చు.

3) మహాభియోగ తీర్మానం ద్వారా తొలగించిన తొలి రాష్ట్రపతి వి.వి.గిరి.

4) పార్లమెంటు 2/3వ వంతు ప్రత్యేక మెజార్టీ ద్వారా రాష్ట్రపతిని తొలగించగలదు.

**68.** రాష్ట్రపతి శాసనాధికారాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) రాష్ట్రపతి పార్లమెంటు సమావేశాలను ప్రారంభించడాన్ని Summons అంటారు.

2) రాష్ట్రపతి పార్లమెంటు సమావేశాలను దీర్ఘకాలంపాటు వాయిదా వేయడాన్ని Prorogue అంటారు.

3) రాష్ట్రపతి పార్లమెంటును అర్ధాంతరంగా వాయిదా వేయడాన్ని Adjurn అంటారు.

4) రాష్ట్రపతి లోక్‌సభను రద్దుచేయడాన్ని Dissolve అంటారు.

**69.** 'అత్యవసర పరిస్థితులను ఉపయోగించి నెలకొల్పే శాంతి, స్మశానపు ప్రశాంతిని తలపిస్తుంది' అని వ్యాఖ్యానించినదెవరు?

1) కె.ఎం. మున్షీ
2) మహావీర్ త్యాగి
3) బి.ఆర్. అంబేడ్కర్
4) హెచ్.వి. కామత్

**70.** ఆర్టికల్ – 352 ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితిని విధించని రాష్ట్రపతి ఎవరు?

1) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్
2) వి.వి. గిరి
3) జ్ఞానీజైల్ సింగ్
4) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

**71.** కింద పేర్కొన్న వివిధ రాష్ట్రపతులకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) పోస్టల్ బిల్ విషయంలో Pocket veto వినియోగించిన రాష్ట్రపతి – జ్ఞానీజైల్ సింగ్

2) రాష్ట్రపతి పదవికి పోటీచేసిన తొలి మహిళ – ప్రతిభా పాటిల్

3) ఈశాన్య ప్రాంతం నుంచి రాష్ట్రపతి అయిన తొలివ్యక్తి – ఫక్రుద్దీన్ అలీ అహ్మద్

4) ఏకగ్రీవంగా ఎన్నికైన రాష్ట్రపతి – నీలం సంజీవరెడ్డి

**72.** కింద పేర్కొన్న ఏ సందర్భంలో ప్రభుత్వం అధికారాన్ని కోల్పోదు?

1) లోక్‌సభలో విశ్వాస తీర్మానం నెగ్గినప్పుడు

2) లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం నెగ్గినప్పుడు

3) లోక్‌సభలో కోత తీర్మానాలు నెగ్గినప్పుడు

4) లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ఓడిపోయినప్పుడు

**73.** ప్రధాని ఇందిరాగాంధీకి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) రాజ్యసభ సభ్యత్వంతో ప్రధాని అయిన తొలి వ్యక్తి.

2) ఏ సభలోనూ సభ్యత్వం లేకుండానే ప్రధాని అయిన తొలి వ్యక్తి.

3) లోక్‌సభకు 1971లో తొలి మధ్యంతర ఎన్నికలను నిర్వహించారు.

4) భారతరత్న పురస్కారం పొందిన తొలి మహిళ.

**74.** కింది ప్రధానులకు సంబంధించి సరికానిది ఏది?

1) ఆస్తిహక్కును తొలగించిన ప్రధాని – మొరార్జీ దేశాయ్

2) రాజభరణాలను రద్దుచేసిన ప్రధాని – ఇందిరాగాంధీ

3) పార్టీఫిరాయింపులను నిషేధించిన ప్రధాని – రాజీవ్‌గాంధీ

4) అవినీతిపై పోరాటం కోసం జనమోర్చాను ప్రారంభించిన ప్రధాని – నరేంద్ర మోదీ

**75.** అటల్ బిహారి వాజ్‌పేయీ ప్రభుత్వం 91వ రాజ్యాంగ సవరణ చట్టం, 2003 ప్రకారం లోక్‌సభ మొత్తం సభ్యుల సంఖ్యలో కేంద్ర మంత్రిమండలి సభ్యుల సంఖ్య ఎంత శాతానికి మించరాదని నిర్దేశించింది?

1) 10% 2) 15% 3) 18% 4) 21%

**76.** 1966లో పాకిస్థాన్ నేత ఆయూబ్ ఖాన్‌తో భారత ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 'తాష్కెంట్' ఒప్పందాన్ని కుదుర్చుకోవడాన్ని నిరసిస్తూ తన మంత్రి పదవికి రాజీనామా చేసినదెవరు?

1) మహావీర్ త్యాగి 2) ఎ.ఆర్. అంతూలే

3) ఎం.సి. చాగ్లా 4) మొరార్జీ దేశాయ్

**77.** గవర్నరు పదవికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలకు ఛాన్సెలర్‌గా వ్యవహరిస్తారు.

2) రాష్ట్రపతి విశ్వాసం ఉన్నంతవరకే గవర్నరు పదవిలో కొనసాగుతారు.

3) కేంద్ర సంఘటిత నిధి నుంచి నెలకు రూ.1,10,000 వేతనం పొందుతారు.

4) గవర్నరు అధికారిక నివాసాన్ని రాజ్‌భవన్ అంటారు.

**78.** 1985లో ఆంధ్రప్రదేశ్ విధానసభను అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సిఫార్సుల మేరకు రద్దు చేసిన గవర్నరు ఎవరు?

1) శంకర్‌దయాళ్ శర్మ 2) కుముద్‌బెన్ జోషి

3) రాంలాల్ 4) ఖండూ భాయ్ దేశాయ్

**79.** 94వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా కింద పేర్కొన్న ఏ రాష్ట్రంలోని మంత్రిమండలిలో తప్పనిసరిగా ఒక షెడ్యూల్డ్ తెగల సంక్షేమ మంత్రిని నియమించాల్సిన అవసరం సంబంధిత రాష్ట్ర గవర్నరుకు లేదు?

1) బీహార్ 2) ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్

3) మధ్యప్రదేశ్ 4) ఒడిశా

**80.** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రులకు సంబంధించి కిందివాటిలో సరికానిది-

1) ఆంధ్రప్రదేశ్‌కు అతి తక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసింది – నాదెండ్ల భాస్కరరావు

2) ఆంధ్రప్రదేశ్‌కు అతి ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా పనిచేసింది – నారా చంద్రబాబు నాయుడు

3) ఆంధ్రరాష్ట్ర తొలి ముఖ్యమంత్రి – నీలం సంజీవరెడ్డి

4) విధానపరిషత్ సభ్యులుగా (ఎంఎల్‌సీ) ఉంటూ ముఖ్యమంత్రి పదవిని చేపట్టినవారు – భవనం వెంకట్రామ్, కె. రోశయ్య

**81.** భారత పార్లమెంటుకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) 1952, మే 13 – పార్లమెంటు తొలి సమావేశం జరిగింది

2) 1952, ఏప్రిల్ 3 – రాజ్యసభ ఏర్పడింది

3) 1952, ఏప్రిల్ 17 – లోక్‌సభ ఏర్పడింది

4) 1954, ఏప్రిల్ 21 – పార్లమెంటు ఉభయసభల తొలి సంయుక్త సమావేశం జరిగింది

**82.** పార్లమెంటు ఉభయసభల సంయుక్త సమావేశాలకు సంబంధించి సరికానిది ఏది?

1) 1961లో వరకట్న నిషేధ బిల్లు విషయమై స్పీకరు అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షతన జరిగింది.

2) 1978లో బ్యాంకింగ్ సర్వీస్ కమిషన్ ఏర్పాటు/రద్దు విషయమై స్పీకరు కె.ఎస్. హెగ్డే అధ్యక్షతన జరిగింది.

3) 2002లో POTO బిల్లు విషయమై డిప్యూటీ స్పీకరు పి.ఎం. సయీద్ అధ్యక్షతన జరిగింది.

4) 2009లో RTE బిల్లు విషయమై మీరాకుమార్ అధ్యక్షతన జరిగింది.

**83.** ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థి డిపాజిట్ కోల్పోవడం అంటే ఏమిటి?

1) పోలై చెల్లుబాటు అయిన ఓట్లలో అభ్యర్థికి 1/6వ వంతు కంటే తక్కువ రావడం

2) పోలై చెల్లుబాటు అయిన ఓట్లలో అభ్యర్థికి 1/4వ వంతు కంటే తక్కువ రావడం

3) పోలై చెల్లుబాటు అయిన ఓట్లలో అభ్యర్థికి 1/8వ వంతు కంటే తక్కువ రావడం

4) పోలై చెల్లుబాటు అయిన ఓట్లలో అభ్యర్థికి 1/12వ వంతు కంటే తక్కువ రావడం

**84.** పార్లమెంటరీ నియమాల పద్ధతిలో జీరో అవర్‌గా దేన్ని పరిగణిస్తారు?

1) సభ ప్రారంభానికి ముందు సమయం
2) సభ ప్రారంభమైన మొదటి గంట సమయం
3) సభలో ప్రశ్నోత్తరాల తర్వాత సమయం
4) సభలో ప్రశ్నోత్తరాల కంటే ముందు సమయం

**85.** వివిధ రాజకీయ పార్టీల అధికారిక పత్రికలకు సంబంధించి సరికానిది ఏది?

1) CPI – న్యూఏజ్
2) శివసేన – సామ్నా
3) BJP – జాగృతి
4) జనతాదళ్ – సావార్కియా

**86.** ఇందిరాగాంధీ ప్రభుత్వం ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా న్యాయస్థానాలకు ఉండే న్యాయసమీక్షాధికారాన్ని తొలగించింది?

1) 24వ సవరణ (1970)
2) 25వ సవరణ (1971)
3) 42వ సవరణ (1976)
4) 44వ సవరణ (1978)

**87.** 1973 నాటి చారిత్రక కేశవానంద భారతి కేసుకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) రాజ్యాంగ మౌలిక స్వరూప సిద్ధాంత కేసుగా పేరొందింది

2) 9 మంది న్యాయమూర్తులు ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎస్. సిక్రీ ఆధ్వర్యంలో తీర్పు ఇచ్చారు.

3) ప్రాథమిక హక్కులను సవరించరాదని సుప్రీంకోర్టు పేర్కొంది.

4) ప్రాథమిక హక్కులను సవరించవచ్చునని సుప్రీంకోర్టు పేర్కొంది.

**88.** విధాన పరిషత్ నిర్మాణానికి సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) 1/6వ వంతు సభ్యులను గవర్నరు నామినేట్ చేస్తారు.

2) 1/3వ వంతు సభ్యులను స్థానిక సంస్థల ప్రతినిధులు ఎన్నుకుంటారు.

3) 1/3వ వంతు సభ్యులను విధానసభ సభ్యులు ఎన్నుకుంటారు.

4) 1/12వ వంతు సభ్యులను గవర్నరు నామినేట్ చేస్తారు.

**89.** కింద పేర్కొన్నవాటిలో సర్కారియా కమిషన్ సిఫార్సుల్లో లేనిది ఏది?

1) గవర్నర్లకు ప్రవర్తనా నియమావళిని ఏర్పాటు చేయాలి.

2) ఆర్టికల్ – 356ను చివరి అస్త్రంగా మాత్రమే వినియోగించాలి.

3) ప్రణాళికా సంఘాన్ని పునర్వ్యవస్థీకరించాలి.

4) త్రిభాషా సూత్రాన్ని అన్ని రాష్ట్రాల్లో సమర్థంగా అమలు చేయాలి.

**90.** 2007, ఫిబ్రవరి 5న వెలువడిన కావేరీ నదీజలాల ట్రిబ్యునల్ తీర్పునకు సంబంధించి సరికానిది ఏది?

1) మహారాష్ట్ర – 419 టీఎంసీలు
2) తమిళనాడు – 419 టీఎంసీలు
3) కర్ణాటక – 270 టీఎంసీలు
4) కేరళ – 30 టీఎంసీలు

**91.** అవశిష్టాధికారాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది ఏది?

1) ఒక అంశం అవశిష్టాధికారమా? కాదా? అని సుప్రీంకోర్టు ధ్రువీకరిస్తుంది.
2) ఆర్టికల్ – 248 ప్రకారం అవశిష్టాధికారాలు కేంద్రానికి చెందుతాయి.
3) అవశిష్టాధికారానికి ఉదాహరణ – ఆయుధ కొనుగోలు ఒప్పందాలు.
4) భారత ప్రభుత్వ చట్టం – 1935 ప్రకారం అవశిష్టాధికారాలను గవర్నర్ జనరల్‌కు అప్పగించారు.

**92.** VTDAను విస్తరించండి.

1) Verified Tribal Development Act
2) Village Tribal Development Authority
3) Vanish Tribal Difference Authority
4) Village Target Development Act

**93.** మేఘాలయాలోని ఆదివాసి స్వయంప్రతిపత్తి జిల్లా కానిది ఏది?

1) జైంతియా హిల్స్ జిల్లా
2) ఖాసీ హిల్స్ జిల్లా
3) గారో హిల్స్ జిల్లా
4) మేఘాలయ హిల్స్ జిల్లా

**94.** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టానికి సంబంధించి సరికానిది-

1) ఈ చట్టం 1990, జనవరి 30 నుంచి అమల్లోకి వచ్చింది.
2) డీఎస్పీ స్థాయి అధికారి విచారణ తర్వాత మాత్రమే కేసు నమోదు చేయాలి.
3) ఎస్సీ, ఎస్టీ వర్గాల నివాస ప్రాంతాల్లో జంతు కళేబరాలను పడేయడం నేరం.
4) ఈ కేసులు ఎక్కువగా నమోదైన రాష్ట్రం – రాజస్థాన్

**95.** 73వ రాజ్యాంగ సవరణ చట్టానికి సంబంధించి సరికానిది ఏది?

1) దీన్ని పి.వి. నరసింహారావు ప్రభుత్వం చట్టబద్ధం చేసింది.
2) ఇది 1993, ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది.
3) దీని ప్రకారం పంచాయతీరాజ్ వ్యవస్థకు రాజ్యాంగ భద్రతను కల్పించి, 29 రకాల అధికారాలు, విధులు బదలాయించాలని నిర్దేశించారు.
4) దీని ప్రకారం జాతీయ స్థాయిలో OBC లకు 1/3వ వంతు స్థానాలను రిజర్వ్ చేయాలి.

**96.** మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థలో మధ్యస్థాయి అయిన పంచాయతీ సమితులకు – వివిధ రాష్ట్రాల్లో వాటి పేర్లకు సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) ఉత్తర్‌ప్రదేశ్ – పంచాయతీ పరిషత్
2) అరుణాచల్ ప్రదేశ్ – అంచల్ కమిటీ
3) మధ్యప్రదేశ్ – జనపథ్ పంచాయతీ
4) పంజాబ్ – పంచాయతీ సమితి

**97.** ఆంధ్రప్రదేశ్‌లో సంవత్సరానికి గ్రామసభ సమావేశాలు తప్పనిసరిగా నాలుగుసార్లు నిర్వహించాలి. కిందివాటిలో సరికాని తేదీని గుర్తించండి.

1) జనవరి 3
2) జనవరి 2
3) జులై 1, అక్టోబరు 3
4) ఏప్రిల్ 14

www.eenadupratibha.net

**98.** 74వ రాజ్యాంగ సవరణ చట్టానికి సంబంధించి సరికానిదాన్ని గుర్తించండి.

1) దీని ద్వారా పి.వి. నరసింహారావు ప్రభుత్వం పట్టణ ప్రభుత్వాలకు రాజ్యాంగ భద్రతను కల్పించింది.

2) దీని ద్వారా పట్టణ ప్రభుత్వాలకు బదిలీ చేయాల్సిన 18 రకాల అధికారాలు, విధులను నిర్దేశించారు.

3) దీని ద్వారా మహిళలకు ఎన్నికల్లో 1/3వ వంతు సీట్లు రిజర్వు చేశారు.

4) దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి ఎన్నికల్లో 1/3వ వంతు సీట్లు రిజర్వు చేశారు.

**99.** భారత్‌లోని స్థానిక సంస్థలను Little Republics గా ఎవరు పేర్కొన్నారు?

1) బి.ఆర్. అంబేద్కర్ 2) ఛార్లెస్ మెట్‌కాఫ్

3) కె.టి. షా 4) అశోక్ మెహతా

**100.** బల్వంతరాయ్ మెహతా కమిటీ 3 అంచెల పంచాయతీరాజ్ విధానాన్ని సూచించగా, 2 అంచెల పంచాయతీరాజ్ విధానాన్ని సూచించిన కమిటీ ఏది?

1) సర్కారియా కమిషన్ 2) ఎం.ఎం. పూంచి కమిషన్

3) అశోక్ మెహతా కమిటీ 4) రాజమన్నార్ కమిటీ

**101.** బ్రిటిష్ పాలనతో గ్రామీణ వ్యవస్థ చిన్నాభిన్నమైందని తెలిపే కారణాలు-

ఎ) భూమి శిస్తు విధానం బి) వ్యవసాయ వాణిజ్యీకరణ

1) ఎ వాస్తవం 2) బి వాస్తవం

3) ఎ, బి వాస్తవాలు 4) ఎ వాస్తవం, బి వాస్తవం కాదు

**102.** కింది ఏ పద్ధతిని సామాజిక వ్యవసాయ విధానం అంటారు?

1) పెట్టుబడిదారీ విధానం 2) జమిందారీ విధానం

3) మహల్వారీ విధానం 4) రైత్వారీ విధానం

**103.** 'మధ్యవర్తుల ప్రమేయం' లేని శిస్తు నిర్ణయ విధానం ఏది?

1) జమిందారీ విధానం 2) మహల్వారీ విధానం

3) రైత్వారీ విధానం 4) సహకార వ్యవసాయక విధానం

**104.** మొగలుల కాలంలో మస్లిన్ వస్త్రాలకు ప్రఖ్యాతిగాంచిన కేంద్రం-

1) ఢాకా 2) ఆగ్రా 3) వారణాసి 4) అన్నీ

**105.** చోళుల కాలం నాటి 'తరైయిరై' పన్ను దేనిపై విధించేవారు?

1) మగ్గం 2) స్వర్ణకారులు 3) నీటివనరులు 4) ఉప్పు

**106.** 'గద్యాణం' అనేది ఒక.

1) బంగారు కవచం 2) వెండి నాణెం

3) రాగి, బంగారంపై పన్ను 4) బంగారు నాణెం

**107.** మొగలుల కాలం నాటి రైతాంగ వర్గంలో లేని వర్గం ఏది?

1) ఖుద్ కాష్తలు 2) పాహీలు 3) ముజారియన్‌లు 4) జమీందారి వర్గం

**108.** బ్రిటిషర్ల పాలనా విధానంలో 'ఆర్థిక వలసవాదం' అనుసరించిన కాలం ఏది?

1) 1757 – 1813 2) 1813 – 1858

3) 1947 4) 1860 తర్వాత

**109.** కిందివాటిలో హోంఛార్జీలు ఏవి?

ఎ) దేశంలోని మిలటరీ ఉద్యోగుల జీతభత్యాలు

బి) ఈస్టిండియా కంపెనీ భాగస్వాముల లాభాలు

సి) బ్రిటన్‌లో భారత ప్రభుత్వ నిర్వహణ వ్యయాలు

1) ఎ, బి 2) బి, సి 3) సి మాత్రమే 4) ఎ, బి, సి

**110.** దాదాభాయ్ నౌరోజీ రచించిన గ్రంథం ఏది?

1) పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా స్టేట్స్

2) పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా

3) పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ ఈస్టిండియా

4) పావర్టీ అండ్ అన్ బ్రిటిష్ రూల్ ఇన్ సౌత్ ఇండియా

**111.** 12వ ప్రణాళిక ప్రధాన లక్ష్యాలు ఏవి?

ఎ) 50 మిలియన్ల జనాభాకు ఉపాధి కల్పన

బి) GDPలో పెట్టుబడి లక్ష్యం – 38.8%

సి) ఉన్నత విద్యలో 2 మిలియన్ల అదనపు సీట్ల కల్పన

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**112.** నీతి ఆయోగ్ ముఖ్య కార్య నిర్వహణాధికారి-

1) మోదీ 2) అమితాబ్ కాంత్ 3) సింధుశ్రీ కుల్లార్ 4) అరవింద్ పనగారియా

**113.** దేశ ప్రణాళికల స్వభావం కింది ఏ లక్షణాన్ని కలిగి ఉంటుంది?

1) నిరంతర ప్రణాళిక 2) ఉప ప్రాంతీయ ప్రణాళిక

3) సూచనాత్మక ప్రణాళిక 4) నిర్దేశాత్మక ప్రణాళిక

**114.** కొండ ప్రాంతాలు, తెగలు, ప్రత్యేక ప్రాంతాల అభివృద్ధికి తయారు చేసే ప్రణాళికలు–

1) కేంద్రీయ ప్రణాళికలు 2) భౌతిక ప్రణాళికలు

3) ఆదేశిక ప్రణాళికలు 4) ప్రాంతీయ ప్రణాళికలు

**115.** కిందివాటిలో సరికానిది ఏది?

ఎ) భారత్ నిర్మాణ్ – 2005 బి) జననీ సురక్ష యోజన – 2006

సి) పుర పథకం – 2004 డి) జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం – 2005

1) ఎ, బి, సి 2) బి 3) బి, సి, డి 4) సి, డి

**116.** దేశప్రణాళికా లక్ష్యాల్లో సరికానిది ఏది?

ఎ) 11వ ప్రణాళిక – సమ్మిళిత వృద్ధి

బి) 8వ ప్రణాళిక – మానవ వనరుల వృద్ధి

సి) 9వ ప్రణాళిక – సామాజిక న్యాయంతో కూడిన వృద్ధి

డి) 5వ ప్రణాళిక – వ్యవసాయ రంగంలో అభివృద్ధి

1) ఎ, బి, సి 2) డి 3) బి, సి, డి 4) ఎ, సి, డి

**117.** డ్వాక్రా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 1990  2) 1982  3) 1991  4) 1989

**118.** శివరామన్ కమిటీ సిఫార్సులు మేరకు ఏర్పాటైన సంస్థ?

1) సెబి  2) నాబార్డు  3) ట్రాయ్  4) ఆర్‌బీఐ

**119.** ఆహారం, పని, ఉత్పాదక రంగాల ఆధారంగా దేశవృద్ధికి ఏ ప్రణాళికను నిర్ణయించారు?

1) 8వ  2) 7వ  3) 9వ  4) 12వ

**120.** దేశంలో అత్యధిక బ్యాంకుల జాతీయీకరణ ఏ ప్రణాళికా కాలంలో చేశారు?

1) 3వ  2) 5వ  3) 4వ  4) 8వ

**121.** పరిశ్రమల అభివృద్ధి (క్రమబద్ధీకరణ) చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1948  2) 1956  3) 1951  4) 1991

**122.** సంయుక్త రంగం (Joint Sector) అనే భావనను ఏ పారిశ్రామిక తీర్మానం ప్రవేశపెట్టింది?

1) 1948  2) 1970  3) 1991  4) 1956

**123.** లైసెన్సుల విస్తృత ఏకీకృత పథకాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?

1) 1981  2) 1983  3) 1989  4) 1984

**124.** ప్రభుత్వ రంగంలో ప్రైవేట్ ప్రాధాన్యం పెంచాలనీ తెలిపే భావన-

1) సరళీకరణ  2) ప్రైవేటీకరణ  3) ప్రభుత్వీకరణ  4) ప్రపంచీకరణ

**125.** ఖాయిలా పరిశ్రమల కంపెనీల చట్టాన్ని ఏ కమిటీ సిఫార్సులు మేరకు ఏర్పాటు చేశారు?

1) దత్ కమిటీ  2) నరసింహన్ కమిటీ  3) ఓంకార్ కమిటీ  4) తివారీ కమిటీ

**126.** MSMED చట్టం – 2006 ప్రకారం సేవారంగంలో మధ్యతరహా పరిశ్రమ ఏర్పాటుకు ఉన్న పెట్టుబడి పరిమితి ఎంత?

1) రూ.10 లక్షల లోపు  2) రూ.2 కోట్లు

3) రూ.2 కోట్ల నుంచి రూ.5 కోట్లు  4) రూ.10 కోట్లు

**127.** భారతదేశ 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ' విధానానికి పునాది వేసింది-

1) పారిశ్రామిక తీర్మానం – 1948  2) పారిశ్రామిక తీర్మానం – 1956

3) పారిశ్రామిక తీర్మానం – 1991  4) పారిశ్రామిక తీర్మానం – 1980

**128.** భారత్‌లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించడానికి కారణాలు-

ఎ) ప్రభుత్వ ప్రాధాన్యం ఎక్కువగా ఉండటం

బి) విదేశీ పెట్టుబడులపై నియంత్రణలు

సి) ప్రతి ద్రవ్యోల్బణం స్థితి

డి) లైసెన్స్‌లపై అధిక నియంత్రణ

1) ఎ, బి, సి  2) ఎ, బి, డి  3) బి, సి, డి  4) ఎ, సి, డి

**129.** ప్రపంచీకరణలో కింది ఏ అంశాలకు ప్రాధాన్యం ఉంది?

ఎ) వస్తుసేవలు  బి) పెట్టుబడులు  సి) శ్రామికులు  డి) సాంకేతిక పరిజ్ఞానం

1) ఎ, బి, సి  2) బి, సి, డి  3) ఎ, బి, సి, డి  4) ఎ, సి, డి

www.eenadupratibha.net

**130.** ఆర్థిక సంస్కరణల ప్రధాన లక్ష్యం ఏది?

ఎ) కోశలోటు తగ్గింపు          బి) ఆర్థికవృద్ధి పెంపు

సి) కోటా, సుంకాల పెంపు          డి) విదేశీపెట్టుబడుల ఆహ్వానం

1) ఎ, బి, సి          2) బి, సి, డి          3) ఎ, బి, డి          4) సి, డి

**131.** దేశంలో ఆర్థిక సంస్కరణల అనుకూల ప్రభావం ఏది?

ఎ) సేవారంగ వృద్ధి          బి) ప్రభుత్వరంగ సంస్థల సమర్థత పెరగడం

సి) నిరుద్యోగ పెరుగుదల          డి) వ్యాపార రంగం వృద్ధి

1) ఎ, బి, సి          2) ఎ, బి, డి          3) బి, సి, డి          4) సి, డి

**132.** మేనేజింగ్ ఏజెన్సీ పద్ధతిని ఎప్పుడు రద్దు చేశారు?

1) 1961          2) 1991          3) 1970          4) 1965

**133.** 'జాతీయ భూ రికార్డుల ఆధునీకరణ పథకం ఎప్పుడు ప్రారంభించారు?

1) 2012          2) 2008          3) 2015          4) 2016

**134.** దేశంలో ప్రస్తుత GDPలో వ్యవసాయం రంగం వాటా శాతం-

1) 17.4%          2) 22.4%          3) 10.8%          4) 26.7%

**135.** దేశంలో అతిపెద్ద ప్రైవేట్ రంగంలోని ఉపరంగం ఏది?

1) తయారీ          2) సేవలు

3) వ్యవసాయ రంగం          4) గనులు, నిర్మాణం

**136.** హరిత విప్లవంలోని ప్రధాన ఉప అంశాలు ఏవి?

ఎ) అధిక దిగుబడి వంగడాలు

బి) రసాయన ఎరువులు

సి) గిడ్డంగులు, రుణాలు

1) ఎ, బి          2) బి, సి          3) ఎ, బి, సి          4) ఎ, సి

**137.** నేషనల్ మిషన్ ఫర్ సస్టైనేబుల్ అగ్రికల్చర్ (ఎన్ఎంఎస్ఏ) పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2011 – 12          2) 2015 – 16          3) 2014 – 15          4) 2016 – 17

**138.** కిందివాటిలో వాస్తవం కానిది ఏది?

ఎ) భారత ఆహార సంస్థ (FCI) – 1965

బి) శ్వేత విప్లవం – 1970

సి) వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ – 1985

డి) సాంద్ర వ్యవసాయ జిల్లాల పథకం – 1965

1) ఎ, బి          2) బి, సి          3) సి, డి          4) డి

**139.** నూతన సస్యవిప్లవం (Green Revolution)లో భాగం కాని పథకం ఏది?

ఎ) IADP          బి) IAAP          సి) HYVP          డి) IRDP

1) ఎ, బి, సి          2) బి, సి, డి          3) సి, డి          4) డి

**140.** సత్వర నీటిపారుదల లబ్ది పథకాన్ని (ఏఐబీపీ) ఎప్పుడు ప్రారంభించారు?

1) 1991 – 92 2) 1996 – 97 3) 1988 – 89 4) 1971 – 72

**141.** ఆహార భద్రత భావనలోని ప్రధాన అంశాలు ఏవి?

ఎ) పోషక విలువల ఆహారం బి) సరిపోయే పరిమాణం

సి) దీర్ఘకాలం అందుబాటులో ఉండటం డి) దాని కొనుగోలుకు శక్తి ఉండటం

1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి 3) ఎ, సి, డి 4) సి, డి

**142.** కిందివాటిలో సరైంది-

ఎ) ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన – 2016 ఖరీఫ్ నుంచి అమలు

బి) ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ – 2016, జూన్ 9

సి) శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ – 2016, ఫిబ్రవరి 21

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**143.** కిందివాటిలో రాష్ట్రాల అమలు బాధ్యత ఉన్న చట్టం-

1) ది ఫ్యాక్టరీస్ యాక్ట్ – 1948

2) ది ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ యాక్ట్ – 1948

3) ది సినీ & బీడీ వర్కర్ వెల్ఫేర్ ఫండ్ యాక్ట్ – 1981

4) ది మైన్స్ యాక్ట్ – 1952

**144.** స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వం కింది అంశాల్లో కార్మిక చట్టాలను తెచ్చింది–

ఎ) కనీస వేతనాలు బి) సామాజిక భద్రత సి) పని పరిసరాల స్థితి

1) ఎ, బి 2) బి, సి 3) ఎ, సి 4) ఎ, బి, సి

**145.** శ్రామికులకు సంబంధించిన అంశాలు రాజ్యాంగంలో ఏ భాగంలో ఉంటాయి?

1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా

3) ఉమ్మడి జాబితా 4) కేంద్రపాలిత ప్రాంతాల జాబితా

**146.** అప్రెంటిస్ చట్టం – 1961ని ఎప్పుడు సవరించారు?

1) 2014 2) 2015 3) 2016 4) 2017

**147.** ఈశాన్య ప్రాంతాల అభివృద్ధి (ఎన్ఈఆర్) కోసం ప్రత్యేక ప్రణాళికలు ఎప్పుడు ప్రారంభించారు?

1) 1971 2) 1972 3) 1973 4) 1975

**148.** జాతీయ సమతౌల్య అభివృద్ధి పథకాన్ని ఏ ప్రణాళికలో ప్రారంభించారు?

1) 11వ 2) 12వ 3) 10వ 4) 8వ

**149.** ప్రాంతీయ అసమానతలు లెక్కించే సూచీ ఏది?

1) ఎస్ఎస్‌డీపీ 2) పీసీఐ 3) అవస్థాపన 4) అన్నీ

**150.** 2011 జనాభా గణన ప్రకారం 15 పెద్ద రాష్ట్రాల్లో నివసించే జనాభా శాతం

1) 86% 2) 96% 3) 76% 4) 66%

## సమాధానాలు

1-2; 2-2; 3-1; 4-2; 5-4; 6-3; 7-1; 8-2; 9-2; 10-3; 11-4; 12-3; 13-3; 14-2; 15-1; 16-2; 17-3; 18-4; 19-4; 20-2; 21-4; 22-2; 23-1; 24-2; 25-2; 26-3; 27-4; 28-3; 29-2; 30-4; 31-4; 32-4; 33-4; 34-4; 35-3; 36-3; 37-1; 38-2; 39-3; 40-3; 41-4; 42-2; 43-1; 44-3; 45-2; 46-2; 47-3; 48-1; 49-4; 50-4; 51-2; 52-4; 53-3; 54-4; 55-1; 56-3; 57-2; 58-4; 59-3; 60-4; 61-3; 62-4; 63-3; 64-1; 65-4; 66-1; 67-3; 68-3; 69-4; 70-3; 71-2; 72-1; 73-2; 74-4; 75-2; 76-1; 77-3; 78-1; 79-1; 80-3; 81-4; 82-4; 83-1; 84-3; 85-4; 86-3; 87-3; 88-4; 89-3; 90-1; 91-3; 92-2; 93-4; 94-4; 95-4; 96-1; 97-1; 98-4; 99-2; 100-3; 101-3; 102-3; 103-3; 104-1; 105-1; 106-4; 107-4; 108-4; 109-4; 110-2; 111-4; 112-2; 113-3; 114-4; 115-2; 116-2; 117-2; 118-2; 119-2; 120-3; 121-3; 122-2; 123-4; 124-2; 125-4; 126-3; 127-1; 128-2; 129-3; 130-3; 131-2; 132-3; 133-2; 134-1; 135-3; 136-3; 137-1; 138-4; 139-4; 140-2; 141-1; 142-4; 143-1; 144-4; 145-3; 146-1; 147-3; 148-3; 149-4; 150-2.

www.eenadupratibha.net
www.eenadupratibha.net